## 71- మృత్యువును స్మరించండి. చావును కోరకండి

عن ابي هريرة ﷺ قال: قال رسول الله ﷺ: (( أكثِروا من ذكر هاذم اللذات))

**"కోరికల్ని హరించివేసేదాన్ని (మృత్యువును) మీరు అత్యధికంగా స్మరిస్తూ ఉండండి"** అని ప్రవక్త ﷺ ప్రభోదించారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (తిర్మిజి).

عن أنس ﷺ قال: قال رسول الله ﷺ: **((لا يتمنّينّ أحدكم الموت لضرٍّ نزل به، فإن كان لا بدّ متمنّيا فليقل: اللهمّ أحيني ما كانت الحياة خيرا لي، وتوفّني إذا كانت الوفاة خيرا لي))**

ప్రవక్త ﷺ ఉపదేశించారని, అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"బాధలు, కష్టాలు దాపురించినప్పుడు మీలో ఎవ్వరూ చావును కోరరాదు. ఒకవేళ మరీ దుర్భరం, దుస్సహనమయిన పరిస్థితి ఏర్పడితే 'అల్లాహ్! నాకు జీవితం మేలు కలిగించే వరకు జీవించి ఉండనివ్వు. చావే నాకు మేలయినప్పుడు నాకు చావునివ్వు అని అర్థించవచ్చు.** (బుఖారి, ముస్లిం).

عن أبي هريرة ﷺ قال: قال رسول الله ﷺ: **((لا يتمنّين أحدكم الموت ولا يدعُ به من قبل أن يأتيه، إنه إذا مات أحدكم انقطع عمله وإنه لا يزيد المؤمن عمره إلاّ خيرا))**

ప్రవక్త ﷺ ఇలా సెలవిచ్చారని, అబూ హురైర ﷺ ఉల్లేఖించారుః **"చావు దాని నిర్ణీత సమయంలో రాకముందే మీకు మీరు దాన్ని కోరకండి. అది రావాలని (అంటే మీరు చనిపోవాలని) అర్థించకండి. మీలో ఎవరైనా చనిపోయారంటే తన ఆచరణ అంతమైపోతుంది. విశ్వాసునికి తన వయస్సు మేలే చేకూర్చుతుంది".** (ముస్లిం).

### విశేషాలుః

1- చావును అత్యధికంగా స్మరిస్తూ ఉండడం అభిలషణీయం.

2- కష్టాలు దాపురించినప్పుడు చావు కోరుట నివారించబడింది.